# 'ఏరువాక' జోరు

## బాబు పర్యటనలకు అనూహ్య స్పందన
## మూడు ప్రాంతాల్లోనూ విశేష ప్రజాదరణ
## తెదేపా శ్రేణుల్లో నూతనోత్సాహం
## రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ
## 'మార్పు' గమనించిన పాలకపక్షం

హైదరాబాద్ - న్యూస్‌టుడే

ఏరువాక.. వరి, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలకు మద్దతు ధర కల్పించాలంటూ తెదేపా చంద్రబాబు తలపెట్టిన యాత్ర. ఏ జిల్లాకు వెళ్లినా అనూహ్య ప్రజాస్పందన. పార్టీకి పట్టు లేదనుకుంటున్న చోటా బాబు సభలకు పెద్దఎత్తున జనం తరలివస్తున్నారు. తెదేపా శ్రేణులనే రాజకీయ వర్గాలనూ ఈ పరిణామం విస్మయపరుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగు తమ్ముళ్లకు ఇది ఔషధంవంటిదే! వారిలో ఉత్సాహం తగ్గకుండా ఉండేందుకు బాబు కూడా కేవలం గిట్టుబాటు ధర అంశాన్నే గాక ఇతర ప్రజా సమస్యలనూ జోడిస్తున్నారు.

ఏరువాక కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు ఇటీవల తూర్పుగోదావరి, విజయనగరం, కృష్ణా, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, కడప, కర్నూలు జిల్లాల్లో పర్యటించారు. తెలంగాణ, రాయలసీమ, కోస్తా.. మూడు ప్రాంతాల్లోనూ ఆయన సభలకు జనం భారీఎత్తున వచ్చారు. పార్టీ శ్రేణులు వాహనాలు సమకూర్చి, జనసమీకరణపై దృష్టి పెడుతున్నాయని తెదేపా నేతలు అంగీకరిస్తున్నారు. 'అయితే మేం సమీకరిస్తున్న జనం కంటే కూడా ప్రజలు ఔత్సాహికంగా తరలివస్తున్నారు. ఎక్కడికక్కడ వీధుల వెంట బారులు తీరడం, పొలాల్లో నుంచి పరుగులు తీసుకుంటూ రావడం వంటివి మాకు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి' అని వారు అంటున్నారు. వరంగల్ జిల్లాలో బాబు తన పర్యటనకు పరకాల, ములుగు, శాయంపేట నియోజకవర్గాలను ఎంచుకున్నారు. ఈ మూడూ కేడర్‌పరంగా పార్టీకి బలహీనమైనవే. అక్కడ సైతం స్పందన బాగుండడం పార్టీ నేతలను ఉత్సాహపరుస్తోంది. కరీంనగర్ జిల్లాలో మేడారం, పెద్దపల్లి, మంథని వంటి నియోజకవర్గాల్లో వరికి మద్దతు ధర కోసం సాగిన యాత్రలోనూ ఇదే రీతిలో స్పందన

(మిగతా 2లో)